కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆసరా పింఛన్ బాధిత మహిళలు

బాంఛన్.. పింఛన్ ఇప్పించండి

కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున మహిళల ధర్నా

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : 'మాకు పింఛన్ ఇప్పించండి బాంఛన్.. మేమంతా భర్తలు చనిపోయి పిల్లలను పోషించడం భారమైన వితంతువులం.. భర్తలు వదిలేస్తే పిల్లలతో కాలం గడుపుతున్న ఒంటరి మహిళలం.. కనికరించండి సారూ'.. అని సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి పింఛన్ రాని బాధిత మహిళలు వేడుకున్నారు. నాలుగు రోజుల క్రితం పింఛన్ సమస్యను పరిష్కరించాలని వీరు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి సిబ్బందిని లోపలికి వెళ్లకుండా అడ్డుకొని ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అయినా అధికారులు తమ సమస్యను తెలుసుకునే ప్రయత్నం చేయలేదని, వినతులను బుట్టదాఖలు చేశారని ఆరోపిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన బాధిత మహిళలను పోలీసులు అడ్డుకోవడంతో తమకు పింఛన్లు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేదంటూ భీష్మించడంతో చివరకు వారిని లోపలికి అనుమతించారు. తొమ్మిది నెలలుగా చెప్పులు అరిగేలా తిరుగుతూ మున్సిపల్ ఎదుట ధర్నా చేసి అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని మంగ శ్రీలత, బాల్దె లక్ష్మి, కర్రె రమ్య, ఉల్లెంగుల అనిత, కర్రె బాలమణి, కూకట్ల భారతమ్మ, కానుగంటి మంగమ్మ ఆరోపించారు. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొడవటూరులో మాట్లాడుతున్న అధికారులు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 23 : వీధులతోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య అన్నారు. అప్పుడే సీజనల్ వ్యాధులు ప్రబలని పేర్కొన్నారు. మండలంలోని కొడవటూరులో సోమవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త బుట్టల్లో వేయాలన్నారు. దీనిని గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌లో పంపాలని కోరారు. కార్యక్రమంలో ఏఫీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చౌడారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా శ్రీహరి

బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీహరి

జనగామ రూరల్, సెప్టెంబర్ 23 : మండలంలోని చౌడారం మోడల్ స్కూల్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా శ్రీహరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 6, 7, 8 తరగతులతోపాటు 9లో తెలుగు, 10లో జీవశాస్త్రం, ఇంటర్‌లో జంతుశాస్త్రం బోధించేందుకు గంటల ప్రాతిపదికన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన వివరించారు. జనగామ మండలానికి చెందిన వారు ఈనెల 24 నుంచి 25వ తేదీ వరకు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు ఇవ్వొచ్చని సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు కార్తీకేయ ఎంపిక

పులి కార్తికేయ

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 23 : మండలంలోని ఉప్పుగల్లు జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న పులి కార్తికేయ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 25 నుంచి 29 వరకు హర్యానా(ఢిల్లీ)లో జరిగే పోటీలకు వెళ్తున్నాడని కోచ్ ముచ్చ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలురు బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కార్తీకేయ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వీరన్న తెలిపారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు : ఎస్సై

దేవరుప్పుల, సెప్టెంబర్ 23: సోషల్ మీడియాలో ఎవరైనా ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులాలు, మతాలకు వ్యతిరేకంగా విద్వేషాలు రెచ్చగొట్టేలా మెసేజ్‌లు, వీడియోలు పోస్టు చేయొద్దన్నారు. సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యక్తిగత దూషణ, అసభ్యకర చిత్రాలు, వీడియోలు పోస్టు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రూప్ అడ్మిన్లకు వారి గ్రూపులో ఉన్న వారి వివరాలు తెలిసి ఉండాలని ఆయన సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గుండెపోటుతో వైద్య ఉద్యోగి మృతి

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 23: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎన్‌వోగా విధులు నిర్వర్తిస్తున్న నార్ల కృష్ణ(52) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విధి నిర్వహణలో భాగంగా దవాఖానకు వస్తుండగా గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కృష్ణ మృతికి వైద్యులు డాక్టర్ లింగమూర్తి, రవి రాథోడ్, భాస్కర్, సిద్ధార్థరెడ్డి, స్ఫూర్తి స్పందన, అనిల్ సంతాపం తెలిపారు.

ఎస్సైని కలిసిన వర్తక సంఘం సభ్యులు

కొడకండ్ల, సెప్టెంబర్ 23 : ఇటీవల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజును వర్తక సంఘం అధ్యక్షుడు దామెర సతీశ్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని ఘనగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్, కృష్ణ, పూర్ణచందర్, మహేందర్, బెల్దె ఉపేందర్, గట్టు వెంకన్న, దామెర నవీన్, బుక్క రాజు పాల్గొన్నారు.

ఏబీవీపీ మండల కన్వీనర్‌గా పండ్ల వంశీ

నర్మెట, సెప్టెంబర్ 23: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కన్వీనర్‌గా పండ్ల వంశీని నియమిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట రుతిక్ సాయి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

'ప్రజావాణి'లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వెంకన్నతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ రకాల 130 అర్జీలను స్వీకరించారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. స్టేషన్‌ఘనపూర్ మండలం శివునిపల్లికి చెందిన బొమ్మగల్ల రవి తనకు భూమి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరగా, పాలకుర్తి మండలం తొర్రూరుకు చెందిన రేగుల సోమయ్య మస్కూరి (వీఆర్ఏ) వాటాబంది యిస్సాలపై దరఖాస్తు చేశాడు. దేవరుప్పుల మండలం రామచంద్రపురానికి చెందిన తోకల అశోక్ కోలుకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 241, 221 కోర్టులో ఉన్నందున ఆ భూమి సర్వే చేసేందుకు తిరస్కరించాలని కోరారు. జనగామ పట్టణం సాయినగర్‌కు చెందిన ఈర్ల కవిత తనకు ఒంటరి మహిళ పింఛన్, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. 2వ వార్డుకు చెందిన ఆదర్శ్, హరికృష్ణ తదితరులు కాలనీలో మురుగు కాల్వ నిర్మాణం, అసంపూర్తి రోడ్డుపై ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం సంబంధిత తహసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, ఎస్ఎస్ఆర్‌లోని ఫార్మ్ 6, 7, 8 త్వరితగతిన పరిష్కరించాలని, సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, సీపీవో శ్రీనివాస్, డీఈవో రాము, డీఏవో రామారావు నాయక్, డీపీవో స్వరూప, ఇన్‌ఛార్జి కలెక్టరేట్ ఏఓ మన్సూరి పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదిక రహదారుల నిర్మాణం చేపట్టాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పటేలుగూడెం వద్ద రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం

లింగాలఘనపురం, సెప్టెంబర్ 23 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న మండలంలోని పటేలుగూడెం, నెల్లుట్లలో యుద్ధప్రాతిపదికన వారంలోపు తాత్కాలిక రోడ్లు నిర్మిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చీటూరులో గడ్డం ఎల్లమ్మ, ఎండీ హుస్సేన్, గడ్డం రాములు, నెల్లుట్లలో బండి రాములమ్మ కుటుంబాలను సోమవారం ఆయన పరామర్శించారు. పటేలుగూడెం, నెల్లుట్ల వద్ద కొట్టుక పోయిన రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తాత్కాలిక రోడ్ల నిర్మాణంపై ఆర్‌అండ్‌బీ, పంచాయితీరాజ్ శాఖ అధికారులతో మాట్లాడానని వివరించారు. వారం రోజుల్లో చీటకోడూరు, అశ్వరాయపెల్లి రిజర్వాయర్ నుంచి విడుదలయ్యే నీటిని ఆపాలని సూచించానన్నారు. నిధుల కొరత లేదని, వెంటనే తాత్కాలిక రోడ్లను వేయాలని ఆదేశించామన్నారు. నెల్లుట్ల చెరువులోకి జనగామ పట్టణ డ్రైనేజీ నీరు వస్తుండడంతో కలుషితమవుతున్నదన్నారు. దీనిపై జనగామ మున్సిఫల్ అధికారులతో మాట్లాడానని, రూ.2 కోట్లతో జనగామ పట్టణ డ్రైనేజీ నీటిని ఇతర ప్రాంతానికి తరలించేందుకు కార్యాచరణప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. నెల్లుట్ల చెరువు నీటిని శుద్ధీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు కొల్లూరి శివకుమార్, చెట్టుపెల్లి సంజీవరెడ్డి, బొల్లంపెల్లి నాగేందర్, గుర్రం బాలరాజుగౌడ్, దూసరి గణపతి, గొరిగె మల్లయ్య, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల మధు, బుషి గంపల అంజనేయులు,పోరెడ్డి మల్లారెడ్డి, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న డీటీడీవో

ఆశ్రమ పాఠశాలలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

నర్మెట, సెప్టెంబర్ 23: మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీటీడీవో ప్రేమకళ సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను గుర్తించి రూ.4.60 లక్షలతో ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఐటీడీవో పీవో చిత్రమిశ్రా మంజూరు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బీ కృష్ణ, ఉపాధ్యాయులు బీ.వాసు, డీ రాజు, లచ్చిరాం, హెచ్‌డబ్లూవో పద్మ, జ్యోతి, రజిని, హరిసింగ్, సృజన్‌లాల్, గురు పాల్గొన్నారు.

వ్యాధుల నుంచి జీవాలను రక్షించుకోవాలి

జనగామ రూరల్, సెప్టెంబర్ 23 : జీవాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి రాధాకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని యశ్వంతాపూర్‌లో గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు(పీపీఆర్) ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లకురుమలు అప్రమత్తంగా ఉండి జీవాలకు టీకాలు ఇప్పించాలన్నారు. ఒక్క రోజులోనే 2437 గొర్రెలు, 235 మేకలకు టీకాలు వేయించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీకాంత్, సిబ్బంది హాఫీజ్, రాజయ్య, నర్సింహులు, కనకరాజు, నజీర్ పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న కళాపీఠం బాధ్యులు

పాలకుర్తి, సెప్టెంబర్ 23: తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని సోమనాథ కళాపీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మార్గం లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ మాట్లాడారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించి, ఏకాభిప్రాయంతో ఖారారు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో పేర్కొన్నారని వారు గుర్తు చేశారు. కానీ ఏకపక్షంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును మంత్రి వర్గంలో తీర్మానించారని వారు వివరించారు.దీనిపై పునరాలోచించాలని సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమ రంగయ్య, ఎడవెల్లి వెంకన్న, బజ్జూరి శ్యామ్‌ప్రసాద్, కేర్ల కరుణాకర్, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి విఫలం

బీజేపీ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్‌రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 23: ఎన్నికలకు ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వంద రోజుల్లో చేస్తానన్న పనుల్లో ఏ ఒక్కటీ అమలుకు నోచలేదని విమర్శించారు. దీంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాల్సిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రూన్సీరెడ్డి ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చినమడూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వంగ అర్జున్, గొడుగు మల్లికార్జున్‌పై పోలీసులతో ఒత్తిడి చేసి తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం ఎంత వరకు సమంజసమని రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సాగునీరుపై దృష్టి పెట్టాలని,వంద రోజుల మేనిఫెస్టోను అమలు చేయాలన్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్, మండల నాయకులు బాగాల నవీన్‌రెడ్డి, గోలి ఉప్పల్‌రెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షుడు అన్వేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

26న మినీ జాబ్ మేళా

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 26న జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఎం మల్లయ్య తెలిపారు. యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు సెక్టార్ అపోలో ఫార్మసీ కంపెనీలో 50 ఖాళీల భర్తీగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేతనం రూ.11,600 నుంచి రూ.25 వేలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఉంటాయన్నారు. డీబీఎం, ఫార్మసీ, ఎస్ఎస్సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హతతో 18 నుంచి 25 ఏళ్ల లోపు వయసున్నవారు అర్హులన్నారు.

మార్కండేయ ఆలయానికి పలువురి విరాళం

చిల్పూరు,సెప్టెంబర్ 23 : మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్మిస్తున్న మార్కండేయ ఆలయానికి, బ్రహ్మోత్సవాల కోసం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వంగ రఘు దంపతులు సోమవారం రూ.5,016 విరాళం ఇచ్చారు. వీరితోపాటు పోగు రమణ జ్యోతి దంపతుల కుమారుడు సహర్ష్ రూ. 15,116, పేరాల రవికుమార్ శైలజ దంపతులు రూ.10,016 అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాజన్‌బాబు, పేరాల కుమారస్వామి, మంద రాజమౌళి, మంద రాజు, వడ్డేపల్లి యుగేందర్, కనుకుంట్ల నారాయణ, వల్పదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా నాయకుడు బొట్ల శ్రీనివాస్ మృతి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ బొట్ల చిన్న శ్రీనివాస్ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతిపట్ల జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. హైదరాబాద్‌లో పోలీసుల గృహ నిర్బంధంలో ఉన్న కారణంగా భౌతిక కాయానికి నివాళులర్పించలేక పోతున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి కుటుంబానికి పల్లా సానుభూతి తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. మరోవైపు అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీపీఎం నాయకుడి భౌతికకాయాన్ని పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు బొట్ల పెద్ద శ్రీనివాస్, మల్లిగారి చంద్రకళ రాజు సహా వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, పలువురు సందర్శించి నివాళులర్పించారు.

పనిచేయని వారి ఖాతాల్లో ఉపాధి హామీ నిధుల జమ

అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం..

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నర్మెట, సెప్టెంబర్ 23: పనిచేయని వారి ఖాతాల్లో ఉపాధిహామీ పథకం నిధులు జమ అయిన ఉదంతం మండలంలోని ఇసుకబాయి తండాలో వెలుగు చూసింది. దీనిపై కూలీలు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఎంపీడీవో అరవింద్ చౌదరి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుఊ తాము నెలల తరబడి పనిచేసినా డబ్బులు రాలేదని వాపోయారు. పనిచేయని వారి ఖాతాల్లో డబ్బులు ఎలా జమ చేస్తారని అధికారులను నిలదీశారు. ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు అధికారులతో చేతులు కలిపి పనిచేసిన వారికి అన్యాయం చేశారని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీవో రమాదేవి మాట్లాడుతూ పనిచేయని 33 మంది బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసినట్లు ఫిర్యాదు అందిందని తెలిపారు. బానోత్ బాలు బుజ్జి దంపతుల ఖాతాలో రూ.8600, ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ఖాతాలో రూ.12,000, ధనలక్ష్మీ ఖాతాలో రూ.13,000 ఇలా సుమారు 28 మంది ఖాతాల్లో సుమారు రూ.4 లక్షల వరకు జమ అయ్యాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ప్రజాప్రతినిధులుగా ఉండి వారి ఖాతాల్లోకి డబ్బులు ఎలా వచ్చాయని అధికారులను నిలదీశారు. దీనిపై ఎంపీడీవో అరవింద్ చౌదరి మాట్లాడుతూ పనిచేయని వారి ఖాతాల్లో డబ్బులు ఎలా జమయ్యాయనే విషయమై ఆరా తీస్తున్నామని తెలిపారు. విచారణ జరిపి నివేదిక పంపుతామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : సీఐ

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా సహకరించాలని జనగామ అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దుకాణదారులు రోడ్డుకు అడ్డంగా ఉంచిన సూచిక బోర్డులను తొలగించి, రోడ్డుపైన క్రమపద్ధతిలో వాహనాలను నిలిపేలా చూడాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను విధిగా పాటించాలని, మైనర్లు వాహనాలను నడిపేందుకు తల్లిదండ్రులు అనుమతించొద్దని ఆయన కోరారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపడం వంటివి చేయరాదని ఆయన సూచించారు.

వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు

ట్రాయ్ సీఏజీ మెంబర్ శోభారాణి

సదస్సులో మాట్లాడుతున్న శోభారాణి

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను అందిస్తున్నదని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సీఏజీ మెంబర్ శోభారాణి అన్నారు. బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్చేంజ్ ఆవరణలో సోమవారం సబ్ డివిజనల్ ఇంజినీర్ చంద్రగిరి ప్రసాద్ అధ్యక్షతన ఏజీఎం దయాకర్‌తో కలిసి వినియోగదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై వివరించారు. బీఎస్ఎన్ఎల్ 4జీ ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓఎల్‌టీలు, బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఈలు రాంప్రసాద్, శ్రీహరి, జేఈ ప్రవీణ్, ఎలెందర్, రామచందర్, నరేశ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే సర్కారు ప్రాధాన్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు ఇస్తున్న యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 23: పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 43 మంది లబ్ధిదారులకు ఆమె చెక్కులు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఆర్ఐ రాజు, ఆంధ్